

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025

## ఎన్ డి ఏ భేటీలో పాల్గొన్న పవన్ కళ్యాణ్, చంద్రబాబు

శతఘ్ని న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఢిల్లీలోని, ఇంపీరియల్ హోటల్ లో జరిగిన ఎన్ డి ఏ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో కలిసి పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.








## కేంద్ర జల్ శక్తి మంత్రితో సమావేశమైన పవన్ కళ్యాణ్, చంద్రబాబు

శతఘ్ని న్యూస్: ఢిల్లీ: గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ తో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశమై జల జీవన్ మిషన్ మరియు రాష్ట్రానికి సంబంధించి అనేక కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నీటి సరఫరా ప్రాజెక్టుల ప్రగతి, భవిష్యత్ ప్రణాళికలు, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై చర్చించారు. జల వనరుల సమర్ధవంతమైన వినియోగం కోసం కేంద్ర సహకారాన్ని కోరారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025




## ఉచిత క్యాన్సర్ అవగాహన క్యాంప్ ను ప్రారంభించిన నిమ్మక జయక్రిష్ణ



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజక వర్గం, వీరఘట్టం మండలం, వీరఘట్టం పట్టణంలో గల పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఒమేగా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఉచిత క్యాన్సర్ అవగాహన మరియు క్యాన్సర్ నిర్ధారణ క్యాంప్ లో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ పాల్గొని రిబ్బన్ కట్ చేసారు. ఒమెగా హాస్పిటల్స్, భారతదేశంలో 10+5 కేంద్రాలలో, ప్రైవేట్ ఆంకాలజీ నెట్ వర్క్లో 2వ అతి పెద్ద సమూహంగా సమగ్ర క్యాన్సర్ సంరక్షణలో భాగంగా ఉమెన్ క్యాన్సర్ కేర్ ("ఉమెన్ క్యాన్సర్ కేర్") లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ అంతటా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు మరియు అవగాహనతో మీ ముందుకు వచ్చింది. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఎం.ఎల్.ఏ నిమ్మక జయకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స.పుండరీకం, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షుడు సరిపల్లి అచ్చుత రావు, ఉపాధ్యక్షుడు ఉదయాన చరణ్, కర్ణేన సాయి పవన్, పండు, ఒమేగా హాస్పిటల్ డాక్టర్లు, మరియు సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహ కుంభమేళాలో పుణ్య స్నానం ఆచరించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గురువారం సతీసమేతంగా మహా కుంభమేళలో గంగా, యమున, సరస్వతి సంగమంలో కుటుంబ సమేతంగా పుణ్య స్థానం ఆచరించారు.

## బి.సి.వెల్ఫేర్ ఆఫీసర్ తో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నాయకత్వ సమావేశం



శతఘ్ని న్యూస్: ఎఫ్ ఆర్టీ ఐ జాతీయ కమిటీ మరియు జాతీయ ప్రెసిడెంట్ పి.చంద్ర మోహన్ సూచనల మేరకు జాతీయ సంయుక్త కార్యదర్శి కె.అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.రేవతిల సారథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో, జిల్లా బి సి వెల్ఫేర్ ఆఫీసర్ ఏస్. చంద్ర శేఖర్ తో సమావేశమై పాఠశాల, కళాశాలల విద్యార్థులు, బాలికలు రక్షణ, సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ కొత్త గవర్నమెంట్ అందించే పథకాలు, విద్యార్థులకు మంచి హాస్టల్ సదుపాయాలు, అన్ని హాస్టల్స్ లో పరిశుభ్రత ఉండేవిధంగానూ పిల్లలకు పౌష్టికాహార బోజనము అందేలా చూడాలని, మీ ఆధ్వర్యంలో గతంలో కంటే ఇంకా చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వివిధ శాఖల ద్వారా చిన్నప్పటి నుంచే బాల, బాలికలలో మంచి అభిరుచులును, మంచి ప్రవర్తన, ఆట, పాటలును ప్రోత్సహిస్తూ మంచి విలువలతో కూడిన విద్యను వారికి అందించాలని ఎఫ్ ర్ టీ ఐ నేషనల్ జాయింట్ సెక్రెటరీ అజయ్ ప్రసన్న కుమార్ వారిని కోరారు. దానికి జిల్లా బి సి వెల్ఫేర్ ఆఫీసర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. మీరు సూచించిన పై విషయాలు అన్నిటి మీద తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్ ర్ టీ ఐ, నాయకత్వాలు, కార్యకర్తలు అందరూ ఆర్టీఐ చట్టం ద్వారా అన్ని గవర్నమెంట్ శాఖల అధికారులలో, ప్రజల పట్ల జవాబు దారి తనాన్ని పెంచేలా కృషి చేస్తుందని చంద్ర శేఖర్ గారికి అజయ్ వివరించారు. ఈ సమావేశంలో రాజ్యాంగ చట్టాలతో కూడిన ఫోరమ్ ఫార్ ఆర్టీఐ నూతన పుస్తక ప్రచురణను, నూతన కాలెండర్ ను చర్ ఫోరమ్ ఫార్ ఆర్టీఐ జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకత్వాలు ఆఫీసర్ గారికి అందచేయటం జరిగింది. కార్యక్రమంలో ఎఫ్ ర్ టీ ఐ జిల్లా అధికార ప్రతినిధి డి.కరాటే చంద్ర శేఖర్, జిల్లా జనరల్ సెక్రటరీ బి.వెంకట్,జిల్లా ప్రెసిడెంట్ ప్రశాంత్, జిల్లా మహిళా ప్రెసిడెంట్ జీ.సూర్య కుమారి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రాయ్, జిల్లా జాయింట్ సెక్రటరి కె.అనిల్ కుమార్, తిరుపతి మహిళా నాయకులు సుజాత, తిరుపతి పట్టణ సెక్రటరీలు వేణు గోపాల్, శివ, తిరుపతి పట్టణ నాయకత్వాలు షోభావతి, రాణి, ప్రవీణ్, నగరి, పుత్తూరు నియోజకవర్గం అధ్యక్షులు జయలక్ష్మి, గోపి పాల్గొన్నారు.

## కిమ్స్ చైర్మన్ చైతన్య రాజుకు మాతృ వియోగం



శతఘ్ని న్యూస్: కిమ్స్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు మాతృమూర్తి కలిదిండి లక్ష్మీ కాంతం (87) మృతి చెందారు. గురువారం సాయంత్రం ఆమె పరమ పదించారు. వారి కుటుంబ సభ్యులను జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ, లింగోలు పండు తదితరులు పరామర్శించారు.

## అందరి కష్టం తెలిసిన వ్యక్తి రాజశేఖరం

★ప్రతి గ్రాడ్యుయేట్ అభ్యర్థిని కలిసిన ఎమ్మెల్యే తనయులు బొలిశెట్టి రాజేష్, టిడిపి వలవల బాబ్జి, బిజెపి ఈతకోట తాతాజీ

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: అందరి కష్టం తెలిసిన వ్యక్తి పేరాబత్తుల రాజశేఖరం అని జనసేన నియోజకవర్గ నాయకుడు బొలిశెట్టి రాజేష్ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు బొలిశెట్టి రాజేష్ కూటమి నాయకులతో కలిసి స్థానిక 12వ వార్డు సంజీవ్ నగర్ హై స్కూల్, ఎలిమెంటరీ స్కూల్, సచివాలయం, వెటర్నరీ హాస్పిటల్, కడకట్లలోనీ కోడె వెంకట్రావు మున్సిపల్ హై స్కూల్ లోని ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులు కలిసి ఓట్లను అభ్యర్థించారు... ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి ఉద్యోగస్తులను కలిసి ఓట్లను అభ్యర్థించడం జరుగుతుందన్నారు.. కూటమి అభ్యర్థినీ గెలిపించుకోవడం ద్వారా ఉద్యోగస్తుల సమస్యలు శాసన మండలి లో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. పట్టభద్రులు అభివృద్ధిని కోరుకుంటారని వారు తైలాలకు లొంగరని తెలిపారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని ఒక్కొక్కటి గాడిలో పెట్టడం జరుగుతుందని తెలిపారు.. పట్టణంలో ఉన్న మున్సిపల్ స్కూళ్లలో సమస్యలను ఒక మెమొరండగా తమకు అందిస్తే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లో కేంద్ర ప్రభుత్వం సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల నారాయణమూర్తి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, యంట్రపాటి రాజు, మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరామయ్య, నల్లగంచురాంబాబు, అడబాల మురళి, చాపల రమేష్, నీలపాల దినేష్, బైనపాలేపు ముఖేష్, గట్టిమ్ నాని, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, అనిల్, అడ్డగర్ల సూరి, శ్రీరామ్, దస్తగిరి, కటికి రెడ్డి కల్యాణి, సుంకర ధనబాబు, లీల, శంకర్, రాజు తెలుగుదేశం నాయకులు పట్నాల రాంపండు, పడమ నాబ మురళి, ఎరుబండి సతీష్, ముప్పిడి రమేష్, దాట్ల జగన్నాథరాజు, తాటికాయల వీరన్న, మండ ప్రకాశ్, లీల బిజెపి నాయకులు రామగాని సత్యనారాయణ, పడాల కావ్యరెడ్డి, నారాయణ, ఎస్వీ రంగారావు, బెనర్జీ, గంగాధర్ రావ్, కంచర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.



## రహదారి పనులను పరిశీలించిన పివిఎస్ఎన్ రాజు



శతఘ్ని న్యూస్: చోడవరం, గత ఐదు సంవత్సరాలుగా ధ్వంసం అయిపోయిన బిఎన్ రోడ్డులో భాగమయిన నర్సీపట్నం – వడ్డాది రహదారిలో ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులును తొలగించే క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సీపట్నం – వడ్డాది మార్గంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి, శరవేగంతో తారు రోడ్డు పనులు అవుతున్నాయని చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు తెలిపారు. ప్రస్తుతం అర్జాపురం నుండి రోలుగుంట మధ్యలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను గురువారం వ్యక్తిగతంగా పరిశీలించిన రాజు అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడడం జరిగింది. రాబోయే 10 నుంచి 15 రోజుల్లో అర్జాపురం నుండి నుండి రోలుగుంట మధ్య తారు రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని, బిఎన్ రోడ్డులో ప్రజలకు ప్రయాణపు కష్టాలు తొలగనున్నాయని అన్నారు. గ్రామాల మధ్యలో సిసి రోడ్ నిర్మాణం పనులు తొందరలోనే ప్రారంభం కాబోతున్నాయని కాంట్రాక్టర్ తెలియజేశారన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025






## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారంలో తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: కాకినాడ: ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పెద్దాపురం పట్టణంలో ఎస్ కే కే ఎం డిగ్రీ కాలేజ్ మరియు లూథరన్ హైస్కూల్ లో కాకినాడ లోక్ సభ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్(టీ టైం ఉదయ్) స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప చైర్మన్ తుమ్మల బాబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచారంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు ఎమ్మెల్సీ అబ్జర్వర్ విజయ్, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీను, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రవి, మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టిడిపి ప్రెసిడెంట్ సాయి, పోలవరం పరిశీలకులు వెంకట నారాయణ, సీనియర్ నాయకులు కూర వెంకటేశ్వరావు, రాజు, ఎంపీటీసీ శ్రీను, మాజీ ఎంపిటిసి చిర్రి వెంకటేశ్వరరావు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించండి

శతఘ్ని న్యూస్: పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని స్కాలర్స్ స్కూల్ నందు పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురజాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సి ఆర్ రాజన్, యువ నాయకులు యరపతినేని నిఖిల్, ఉన్నం నాగమల్లికార్జునరావు, జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ మరియు కూటమి నాయకులు ఉపాధ్యాయులను, మరియు అంగన్వాడి టీచర్లను కలసి, కూటమి పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరటం జరిగింది.



## నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన రామ శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం నగరిపల్లిలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు మరియు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ఉమ్మడి ఎన్డీయే కూటమి అభ్యర్థి మరియు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో.. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ జనసేన శ్రేణులు పలువురు కూటమి నేతలతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వ్యాప్తంగా పలు రకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. అదేవిధంగా పీలేరు, రాయచోటి, రాజంపేట నియోజకవర్గాలకు సంబంధించి సరిహద్దుల్లో ఉన్న జరికొన ప్రాజెక్ట్ తూము మఱమతులు తక్షణమే చేపట్టాలని విన్నవించారు. అలానే రానున్న వేశవికళాన్ని దృష్టిలో పెట్టుకుని టి.సుండుపల్లి మరియు సంబేపల్లె మండలాలకు సంబంధించి త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు నీటి సంఘం అధ్యక్షులు టి. ఆనందరెడ్డి, నంద్యాల సిద్దయ్య, రవీంద్ర, వేణు, శేఖర్ తదితర జనశైనికులు పాల్గొన్నారు.

## ఆలపాటిని మెజారిటీతో గెలిపించండి: బోనబోయిన, గాదె

శతఘ్ని న్యూస్: గుంటూరు: ఫిబ్రవరి 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్.డి.ఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏ టి అగ్రహారం, నేతాజీ నగర్ లోని పలు స్కూళ్లలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఉపాధ్యాయులు అందరితో కలిసి రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారిని గెలిపించాలని వారిని అభ్యర్ధించడం జరిగింది. ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థిగా ఉన్న ఆలపాటి గారిని గెలిపించుకోవడం వలన టీచర్లకు వారి-వారి సమస్యల పరిష్కరానికి ఒక్క చక్కటి అవకాశం దొరుకుతుందని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి అత్యంత సన్నిహితంగా ఉండే ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని గెలిపించుకోవడం వలన గ్రాడ్యుయేట్స్ అందులోను ముఖ్యంగా నిరుద్యోగులు మీ బంగారు భవిష్యత్తు కోసం మంచి దారి ఏర్పాటు చేసుకున్న వారు అవుతారని అన్నారు. అలాగే రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారికి తమ ప్రధమ ప్రాధాన్యత ఓటును 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మీ తరపున ప్రతినిధిగా మీ సమస్యలు పరిష్కరించుకునే వ్యక్తిగా ఎన్నుకోవాలని మీడియా ముఖంగా కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, కార్పొరేటర్లు ఎర్రంశెట్టి పద్మావతి, సంకురి శ్రీనివాసరావు, నగర కమిటీ సభ్యులు, పలు వార్డు అధ్యక్షులు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించండి

శతఘ్ని న్యూస్: నర్సాపురం: కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం నరసాపురం నియోజకవర్గం, నర్సాపురం మండలంలోని రాజులంక, మరితిప్ప, దర్బరేవు, వేములిదేవి ఈస్ట్ మరియు వెస్ట్ బియ్యపు తిప్పలో పలుచోట్ల ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1.వ ప్రాధాన్యత ఓటు పేరా బత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వాతడి ఉమా ఒడిగు ఏసుబాబు, ఉంగరాల నాగరాజు, అద్దాల శ్రీనివాస్, గన్నబతుల దుర్గాప్రసాద్, గ్రంధి నాని, దేవిరెడ్డి రామచంద్ర రావు, వడ్డీ ఆదినారాయణ, ఉంగరాల గిరి వాసు, ఉలిశెట్టిములస్వామి, దావిద్, ఉంగరాల నాగేశ్వరావు, గోపి జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025

## శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న ఇమ్మడి కాశీనాథ్

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, తర్లుపాడు గ్రామం నందు జరిగిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి రాయపాటి అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన మరియు తెలుగుదేశం పార్టీల నాయకులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఇమ్మడి కాశీనాథ్ తర్లుపాడు జనసేన నాయకులు వెలుగు కాశీరావు మరియు వారి బృందాన్ని అభినందించారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, రత్నకుమార్, వెలుగు కాశీరావు, మహేష్, సునీల్, సురే సువర్ణ, జనసేన మరియు తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఆలపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి: బొడ్డుపల్లి రాధాకృష్ణ



శతఘ్ని న్యూస్: గుంటూరు: ఫిబ్రవరి 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనసేన పార్టీ నగర కార్యదర్శి బొడ్డుపల్లి రాధాకృష్ణ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏ టి అగ్రహారం, నేతాజీ నగర్ లోని పలు స్కూళ్లలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఉపాధ్యాయులు అందరితో కలిసి రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారిని గెలిపించాలని వారిని అభ్యర్థించడం జరిగింది. ఎన్.డి. ఏ కూటమి అభ్యర్థిగా ఉన్న ఆలపాటి గారిని గెలిపించుకోవడం వలన టీచర్లకు వారి-వారి సమస్యల పరిష్కరానికి ఒక్క చక్కటి అవకాశం దొరుకుతుందని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి అత్యంత సన్నిహితంగా ఉండే ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని గెలిపించుకోవడం వలన గ్రాడ్యుయేట్స్ అందులోను ముఖ్యంగా నిరుద్యోగులు మీ బంగారు భవిష్యత్తు కోసం మంచి దారి ఏర్పాటు చేసుకున్న వారు అవుతారని అన్నారు. అలాగే రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారికి తమ ప్రథమ ప్రాధాన్యత ఓటును 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మీ తరపున ప్రతినిధిగా మీ సమస్యలు పరిష్కరించుకునే వ్యక్తిగా ఎన్నుకోవాలని మీడియా ముఖంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, కార్పొరేటర్లు ఎర్రంశెట్టి పద్మావతి, సంకురి శ్రీనివాసరావు, నగర కమిటీ సభ్యులు, పలు వార్డు అధ్యక్షులు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్రాంత వ్యాయామోపాధ్యుడు రంకిరెడ్డి కాశీ హఠాన్మరణం



శతఘ్ని న్యూస్: అమలాపురానికి చెందిన విశ్రాంత వ్యాయామోపాధ్యుడు రంకిరెడ్డి కాశీ విశ్వనాథం గురువారం ఉదయం గుండె పోటుతోఅమలాపురంలో మరణించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ ఈయన కుమారుడు. ఆయన హఠాన్మరణం పట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు దిగ్భ్రాంతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. వారిలో శాసన మండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణ రావు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, కోనసీమ జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షులు అల్లాడ శరత్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, ది. అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు, మాజీ కౌన్సిలర్ వెలిగట్ల లక్ష్మణరావు, కంచిపల్లి అబ్బులు, పబ్బినీడి సత్యనారాయణ, కల్వకొలను వెంకటరమణ, డాక్టర్. విష్ణుమూర్తి, రవి, పచ్చిగోళ్ళ రాజా, పట్నాల రమణ మరియు పట్టణ ప్రముఖులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించండి



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం: ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎన్నికలలో జిల్లాలోనే పిఠాపురం నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు అందరూ కృషి చేయాలని జనసేన పార్టీ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం ఇంచార్జ్ మర్రి రెడ్డి శ్రీనివాస్ పిలుపు మేరకు నాగులపల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గున్నా జనసేన సీనియర్ నాయకులు పెనుమల్లు సత్యానంద రెడ్డి, ఉపాధ్యక్షులు నీటిసంగం చింతపల్లి సూర్యనారాయణ రెడ్డి మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ది క్రిష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అభినందన సభ



శతఘ్ని న్యూస్: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యలమంచిలి వీర ఈశ్వరరావు అల్ ఇండియా లారీ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ సౌత్ జోన్ నుంచి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులు అయిన సన్మానసభ లో ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి వాకపల్లి స్వామి నాయుడు మరియు అమలాపురం టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు కల్వకొలను బాబి పాల్గొన్నారు.

## దివ్య స్వర్ణిమ రథయాత్రలో పాల్గొన్న తిక్కిరెడ్డి శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: అల్లవరం మండలం, యెంట్రుకోన గ్రామంలో గురువారం పరమాత్ముని దివ్య అవతరణ మరియు ఆయన కర్తవ్యాలను అందరికీ తెలియజేయాలనే శుభసంకల్పంతో దివ్య స్వర్ణిమ రథము ప్రథమంగా యెంట్రుకోన గ్రామం విచ్చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు వర్రే సూరిబాబు, వంగ దొరయ్య నాయుడు, బ్రహ్మకుమారిస్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామ ఆడపడుచులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV

శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025

